# బదిలీ అయిన ఉద్యోగం

తీసుకువచ్చి రోజూ మందిప్పించమని; తను చెప్పినంతసేపు "అట్లాగే సార్" అంటారే గాని తీరా అలా చేయరు. హాస్పిటల్ కొచ్చి మందులు యిచ్చేలోపలే వెళ్ళిపోయేవాళ్లు కొంతమంది; ఆ దారి నేదైనా పనిపడితే హాస్పిటల్ దగ్గరలాగో వొచ్చేంగా అని మందిప్పించేవారు కొందరు; మందీ వారం మిప్పించి మరోవారం తిరిగిమానే మహానుభావులు కొందరు; ఇలా ఎన్నో రకాల మనుషులను చూశాడు తను.

ఒకరోజు గడిస్తే ఓ ఏడు గడిచినట్లుంది చంద్రానికి. చేతినిండా పని లేక తూగుతూ తూలుతూ కూర్చోవలసి వస్తోంది. తను పట్టణంలో ఎంతో చలాకీగా వుండేవాడు. ఎంతోమందిని తన సరసమయిన మాటల్తో ముక్కా కొట్టించేవాడు. తనతో మాట్లాడానికి తన మిత్రులందరూ వెనుకాడేవారు. అలాంటి తను ఒక్క పల్లెటూరు రైతును సమాధానపర్చాలంటే ఎంతో శ్రమపడాల్సి వస్తోంది. తనకు మంచి సంబంధం చూశామని అమ్మాయి బంగారు బొమ్మని, చెప్పలేనన్ని ఆస్తిపాస్తులున్నాయని, 'ఊ' అంటే చాలు తక్షణం ముహూర్తం నిర్ణయిస్తామని, తనేమో సంబంధం చూపెట్టమని అడిగినట్లు తనదగ్గరికి కొంతమంది వచ్చారు. ఒక పెండ్లి పెద్ద తనకు వివాహం అయిందని ఇద్దరాడపిల్లల తండ్రినని బొంకాల్సి కూడా వచ్చింది. అయినా ఇంత సుఖాల ప్రపంచంలో ఇంక మగవాడే లేనట్లు తన్నే డిప్యూటీ కింటి వీరంతా. అందం, ఆస్తి, పలుకుబడి అంతా వుండి, ఒక్క యువకుణ్ణి సంపాదించలేరా వీరు! బోలెడంత ఆస్తి వుండంటారే కట్నం కోసం అలులు చాచే ఈ కాలంలో ఒక్క మగవాడు చిక్కక పోవడం శోచనీయం, వారి దురదృష్టం.

తనిమధ్య న్యాయాధిపతి పనికూడా చేయాల్సివచ్చింది. ఒకరోజెవరో తమకు న్యాయం చేసిపెట్టమంటూ వస్తే తను శాస్త్రంతో చాకచక్యంతో పరిష్కరించి వాళ్ల మెప్పుపొందాడు. అది జరిగినరోజు మొదలు తను కనీసం ఒకటి రెండు గంటలైనా ప్రతిరోజూ న్యాయాధిపతి పని చేయాల్సివస్తూండేది. ఒకరోజు తనిచ్చిన తీర్పు ఇరుపక్షాలవారికి నచ్చక పోవటంతో వారిద్దరిమధ్య వాగ్వాదం పెరిగి చేతులు కలవటం, వైద్యశాలావరణం రణభూమిగా మారటం జరిగింది. దాంతో హడలిపోయిన చంద్రం అనురుపటి రోజెవరో వొస్తే "బాబ్బాబు! సెలవురూ వచ్చింది, నాకు గవర్నమెంటువాళ్లు జీతమిస్తుంది వైద్యం చేయడానికేగాని తీర్పులు చెప్పటానికి కాదండి. మీరు దయచేసి వెళ్ళండి" అని పంపేశాడు. రోజూ వచ్చే పదిపన్నెండు కేసులు చూడ్డంకన్నా తనకేం పని లేదిప్పుడు.

రోజూ కాలక్షేపంకోసం పొలాలవైపు పోతూంటాడు చంద్రం. అదే లేకపోతే తనావూరవుండే వాడే గాదేమో. తను పట్నంలో చదువుకున్నప్పుడు బీగి కెళ్ళి పిలిపించేవాడు. ఆ వాతావరణం తన్నెంతో సంతోషంలో ముంచెత్తేది. అలాటి సౌఖ్యాన్నే తనీపొలాలవద్ద పొందుతున్నాడు. చల్లటి గాలికి అపచ్చని పైరు మెల్లగా మెదలుతూవుంటే సాగరతరంగాల్లా ఎంతో చూడముచ్చటగావుంది. ఎండుకపవు తెల్లన్న మనుషులు నిలువెత్తు పెరిగిన పైరులో కొనరాక పచ్చనిపైరుపై ఎండుకపవు మోపులు వాటంతటవే సముద్రపు కెరటాలపై తేలుతూపోయే పడవలలా ఎంతో రమణీయంగావుంది. యువక రైతులు పదం పాడుతూ ఏలాం మీద కదనం చేస్తుంటే గట్లపై కలుపుతూపోతున్న పల్లెపడుచుల వెకిలి వారిపాటకు నాట్యంలా కన్నులపండువుగావుంది. ఎటువైపు చూచినా ఏదో నూతన వింతశోభ, ప్రకృతి గోచరమవుతుంది. ఎంతో ఆనందం, ఆహ్లాదం దానంతటదే కలుగుతుంది.

తనా గ్రామం చేరి ఏడాదిదాటింది. తన వృత్తిలో ప్రోత్సాహం కొంచరా లేదు. తమకేం పాలుపోవటం లేదు. ఎన్నో యోచనలు వచ్చాయి, పోయాయి. ఆచరణలో పెట్టదగ్గ తనకు తోచిన యోచనలు నిష్ప్రయోజనమైనవి. తుదకు తనకు తోచిందొక్కటే. తీరిక సమయంలో ప్రతి యింటి విషయం సమగ్రంగా సేకరించటం వారిలోని లోటుపాట్లను తనకు సాధ్యమైనంతవరకు తీర్చటం, తద్వారా వారిని తనకు దగ్గరగా చేర్చుకోటం. ఈ యోచనకూడా మనసటి వాటివలె కార్యరూపం దాల్చింది. నెలతిరక్కముందే కనీసం యిరువది కుటుంబాలలోని కష్టాలు తెలుసుకున్నాడు. తనకు చేతనైన సహాయం చేశాడు. తన్నా కుటుంబాలు ఎంతగానో గౌరవించాయి. ఇదేమంచి మార్గం అనుకొన్నాడు తను. కాని ఎంతోమంది ఎన్నోవిధాల వ్యాఖ్యానించారు. తప్పులు పట్టాలని చూశారు. విఫలులైనారు. తుదకు తన్నా గ్రామంనుంచి పంపేయాలని విశ్వప్రయత్నం చేశారు. ఎవ్వరేమనుకొన్నా తనా వుద్దేశాన్ని మార్చుకోలేదు. ఆ గ్రామాన్ని ఒక త్రాటిపై నడిపించాలని సకల ప్రయత్నం చేస్తున్నాడు.

ఇన్నిరోజులు చంద్రం ఆ పల్లెటూర ఒక డాక్టరుగా మెలుగుతూ వచ్చాడు. కాని తనిప్పుడు వారిలో ఒకడుగా వుంటున్నాడు. తనతో మనసిచ్చి మాట్లాడని చిన్నాపెద్దా ఆ వూర లేరంటే అతిశయోక్తి కాదు. తన మంచిచేత అందర్నీ ఆకర్షించి వారికెన్నో విధాల సహకారం కూర్చి బోధించి తనవశం చేసుకొన్నాడు. ఇప్పుడా గ్రామంలో ఒకే పార్టీ; చంద్రంపార్టీ. కరణం, మునసబులను ఎంతో కష్టంమీద ఒకటిగా కలిపాడు. ఆ గ్రామం అన్నివిధాలా అందరి సహకారంతో ఎంతో పురోగమిస్తోంది. చంద్రం ఆ వూరొచ్చి పదునెనిమిది మాసాలే అయినా ఆ గ్రామంలో కల్గినమార్పు ఎంతో చెప్పలేం.

రోజుకు పది పన్నెండు కేసులు చూచే చంద్రం యిప్పుడు కనీసం యాభై యరవై కేసులుదాకా చూస్తున్నాడు. చేతినిండుగా పని. తన్ను చూచిన ప్రతియొక్కరూ నవ్వుతూ పలుకరిస్తుంటే తనకు చెప్పలేనంత సంతోషం కల్గేది. తనా గ్రామం చేరిన నాటికి ఈ నాటికి పశుసంపద నాల్గు రెట్లయింది. తనకింక కావల్సిందేముంది.

తన వుద్యోగధర్మం నెరవేరింది.

ఏ కష్టనిష్ఠూరాలు లేక ఈ నాటికిగదా హాయిగా వుండగలుతున్నాం అనుకుంటున్న చంద్రానికి అప్పుడే ఒక లెటరు అందింది. తన ప్రవర్తన యిక్కడేం బాగులేదని తనపైన ఆరు నెలల క్రితమే రిపోర్టులు వచ్చాయని కాన అతన్ని క్రిష్ణాపురం బదిలీ చేసినట్లు అందులో వుంది. ★

ఒక హాలీవుడ్ తార "స్వీయ చరిత్ర" పుస్తకంగా వెలువడింది.

నాటి తార ఒకామె ఆ పుస్తకం చదివి స్నేహితురాలికి ఫోన్ చేసింది. "నీ ఆత్మకథ చదివాను. చాలా బావుంది. ఎవ్వరు రాసిపెట్టారు?" అని

"థాంక్స్... కాని నీకెవరు చదివిపెట్టారది?" అంది రచయిత్రి.